26.

# ఆకార మానవుడు కాదు, ఆచార మానవుడు కావాలి

మనసు మాట పనియు మనిషికొక్కటైన
మనిషి కాదు అతడు మహితుడౌను
మనసు మాట పనియు వేరు వేరైన
మనిషి కాదు అతడు మృగమెగానీ

**ఆకారమానవుడు సాకారమానవుడు**

ప్రేమస్వరూపులారా!

కొన్ని లక్షల సంవత్సరాలకు పూర్వమే మానవ జన్మ ప్రారంభమైంది. ఇన్ని లక్షల సంవత్సరములు జరిగినప్పటికి ఈ మానవునియందు మానవత్వం యీనాటికి ఏమాత్రం అభివృద్ధి కాలేదు. కారణం ఏమిటి? మానవుడు ఆకార మానవునివలె జీవిస్తున్నాడు గానీ ఆదర్శమానవుని వలే జీవించటం లేదు. మనిషి అనగా ఏమిటి? తల, కాళ్లు, చేతులు ఉండినంతమాత్రమున మనిషా? కాదు. The proper study of mankind is man. Thoughts, words, action ఈ మూడింటి ఏకత్వమే మానవత్వము. మానవత్వములోనుండిన శాంత స్వరూపము, మానవత్వములోనున్న సత్యస్వరూపము, మానవత్వములోనున్న ధర్మస్వరూపము, మానవత్వముతోనున్న ప్రేమస్వరూపము ఈనాడు శూన్యమై పోయినవి. ఈ నాలుగు గుణములు లేకపోయినప్పుడు యితను కేవలం ఒక మృగమే గానీ మానవుడు కాదు. యిట్టి మృగతత్వము వేరు గావించుకొని, మానవత్వము అభివృద్ధి గావించుకొని దైవత్వముతో చేరటానికి ఈనాడు తగిన కృషి చేయాలి. అందు నిమిత్తమై దేవాలయములు, చర్చిలు, మసీదులు యిలాంటివంతా కట్టి, తద్వారా మానవత్వాన్ని పోషించుకొని దివ్యత్వమును చేరే నిమిత్తమై ప్రయత్నం చేయాలి. కానీ

sri sathyasai vachanamrutam

ఈనాటి మానవుడు తలచటం ఒకటి, చెప్పటం మరొకటి, చేయటం యింకొకటి. ఈ మూడింటి ఏకత్వము ఎక్కడా కూడా కనిపించటం లేదు. నైతిక, భౌతిక, ధార్మిక, ఆధ్యాత్మిక, లౌకిక, వైజ్ఞానిక రంగములందు ఒక్కదానియందు సమత్వము మనకు కనిపించటం లేదు. ఏ వ్యక్తిని చూచినా స్వార్థము, స్వార్థము. స్వప్రయోజనము. ఈ రెండింటి చేత మానవుడు తన జీవితమును వ్యర్థము గావించుకొనుచున్నాడు. మానవత్వము సార్ధకము గావించుకొనవలెనన్న ఈ మూడింటి ఏకత్వము అత్యవసరము. ఈనాడు మానవుడు వైజ్ఞానికంగా అమితంగా అభివృద్ధి అయిపోయినాడు. కానీ నైతికంగా, ధార్మికంగా మానవుడు క్రమక్రమేణా దిగజారిపోతున్నాడు. కారణం స్వార్థమే. ఏ పని చేయదలచినా స్వార్థము వెనక జీవిస్తూ ఉంటున్నాది. ఏమాట విందామని ప్రయత్నము చేసినా స్వార్థము నీడవలె వెంటాడుతున్నది. అన్నింటి యందు స్వార్థమే. ఈనాటి మానవుడు స్వార్థము యొక్క చేతిలోపల కీలుబొమ్మగా జీవిస్తున్నాడు. పరార్థమనేదిగానీ, త్యాగమనేది గానీ లేకుండా జీవిస్తున్నాడు. "న కర్మణా న ప్రజయా ధనేన త్యాగేనైకే అమృతత్వ మానసుః".

**త్యాగము చేతనే సర్వము లభిస్తాయి**

ఏమిటి ఈ విజ్ఞానము. కేవలము పరిపూర్ణ అజ్ఞానమే గానీ, విజ్ఞానముగా అభివృద్ధి కావటం లేదు. ఈ విజ్ఞానము ఏవిధంగా పనిచేస్తున్నది? చంద్రమండలం పోతున్నారు. సూర్యమండలం పోతున్నారు. భూ ప్రదిక్షణం చేస్తున్నారు. అన్నింటియందు ముందంజ వేస్తున్నారు కానీ మానవుడు మానవుడుగా ఈ జగత్తుయందు జీవించుటకు కృషి చేయటం లేదు. పక్షుల వలే ఆకాశములో సంచరిస్తున్నాడు. చేపలవలే జలములో జీవిస్తున్నాడు కానీ మానవుని వలే భూమిపై జీవించుటకు తగిన కృషి చేయటం లేదు. ఎక్కడనో ఉండి శక్తి సామర్థ్యములు కలిగిన బాంబులు వేసి అనేక లక్షలమైళ్ల దూరమును ఒక్క క్షణములో భస్మముగావిస్తున్నారు. రిమోట్ కంట్రోలంటే ఏమిటి? మన కంటికి కనిపించదు. ఎక్కడో పెడుతున్నాడు, ఎవరినో సంహరిస్తున్నాడు. చంపటం గొప్పతనమా? కానేకాదు. కీటకమైనా ప్రాణాన్ని తీస్తుంది. ప్రాణాన్ని పోషించాలి. ప్రాణాన్ని జీవింపజేయాలి. ప్రాణాన్ని అభివృద్ధి పరచాలి. అలాంటి అభివృద్ధిపరచే తత్వము యీనాడు ఎక్కడా సైన్సులో కనిపించటం లేదు. తమ పేరు ప్రతిష్టలకై మాత్రమే ప్రాకులాడుతున్నాడు. సైన్సు ఆకాశానికి



sri sathyasai vahini amrutam

ఎగిరి పోతున్నాది. Senses పాతాళలోకములోకి దిగిపోతున్నాయి. Sense లేని సైన్సు ఏవిధంగా సాగుతుంది? ఈనాడు sense లేని science గా అభివృద్ధి అవుతున్నాది. ప్రజల యోగక్షేమాన్ని, సమాజము యొక్క యోగక్షేమాన్ని దృష్టియందుంచుకొని సైన్సును అభివృద్ధి పరచుకోవాలి. ఈనాడు ఏమాత్రం మానవునకుపకారము చేసే పనులు ఎక్కడా కనిపించటం లేదు. మానవునకు సహాయము చేసే పనులు ఎక్కడా కనిపించటం లేదు. ఈనాడు science and technology అంటున్నారు. ఏమిటి ఈ సైన్సు టెక్నాలజీ? Senses ను control చేసుకోటమే నిజమైన సైన్సు. ఈనాడు మానవుడు అనేక విధములైన అవస్థలకు గురికావటానికి సైన్సు అభివృద్ధియే మూలకారణము. కారణము ఏమంటే ఈ సైన్సులో మానవాభివృద్ధికి ఏమాత్రము అవకాశము లేదు. మానవకళ్యాణము నకు, అభివృద్ధికి ఎట్టి అవకాశము లేదు. కేవలం క్షీణింపచేయుటంలోనే, మనిషి యొక్క తత్వమును విమర్శింపచేయటంలోనే కాలమునంతా వ్యర్థము గావించు కుంటున్నాడు. కనుక మానవుడు ఈనాడు ధార్మికములో ప్రవేశించి, నైతికాన్ని అనుసరించి దైవత్వంలో చేరిపోవాలి. నైతికము, ధార్మికము, ఆధ్యాత్మికము వీటిని పురస్కరించుకొనియే ప్రాచీన కాలమందు సత్యంబ్రూయాత్ యిది నైతికం, రెండవది ప్రియంబ్రూయాత్ ఇది ధార్మికము. నబ్రూయాత్ సత్యమప్రియం యిది ఆధ్యాత్మికము. ఆధ్యాత్మికమనగా కేవలం జపము చేయటము, ధ్యానము చేయటము, భజన చేయటము యిత్యాది మాత్రమే ఆధ్యాత్మికము కాదు. సత్యం బ్రూయాత్ ప్రియం బ్రూయాత్. ప్రియమనే సత్యమును మనం అభివృద్ధి పరచు కోవాలి. ఈనాడు ఎక్కడా, సత్యము మనకు కనిపించటం లేదు. ఏనోటి నుండి వచ్చినా మొట్టమొదట అసత్యం అసత్యం. సత్యమెక్కడ కనిపిసున్నది? అందుకోసమే రామాయణము లోపల సత్యము శ్రీరాముడు, ధర్మము సీత. ఈ రెండింటి ఏకత్వము చేతనే ఆనాడు దివ్యమైన జీవితము మానవులు గడుపుతూ వచ్చారు. సమాజ సంక్షేమమంతా సత్యం ధర్మముపైనే ఆధారపడి ఉంటుంది. ఇట్టి సత్యధర్మములీనాడు కోల్పోయినారు. సత్యధర్మములు కోల్పోవటం చేత మానవుడు ఆకారమానవుడు వలే కనిపిస్తున్నాడు గానీ ఆదర్శమానవుడుగా కనిపించటం లేదు. ఈనాడు ఆదర్శ మానవుడు అత్యవసరం. ఎన్నో మందిరాలు కట్టి ప్రయోజనం ఏమిటి? ఇవన్నీ కేవలం మానవత్వానికి ఒక కళంకముల

srisathyasaivachanamrutam

వలె కనిపిస్తున్నాయి. స్వార్థం పోవాలి మొట్టమొదట. స్వప్రయోజనం పోవాలి. త్యాగం రావాలి. అప్పుడే మందిరము యొక్క ప్రభావము, మందిరము యొక్క అభివృద్ధి చక్కగా ఆనందాన్ని అనుభవింపజేస్తుంది. కనుక దేనియందుకూడను, స్వార్థము ఉండినంతవరకు అభివృద్ధికి అవకాశమే లేదు. కనుక మానవుడు ఈనాడు తెలుసుకోవలసింది స్వార్థమును త్యజించాలి. ఏ భక్తునియందు చూచినా, ఎంతో గొప్ప భక్తుడుగా కనిపిస్తుంటాడు, కానీ క్రియల్లో చూస్తే అంతా స్వార్థమే. కాలు మొదలు తల వరకు స్వార్థమే. ఎక్కడుంది త్యాగము, ఎక్కడుంది వైరాగ్యము. ఏమాత్రం లేదు. వైరాగ్యము కలగాలి. వైరాగ్యమనగా ఏమిటి? విషయముపై విరక్తి రావాలి. భగవంతునిపై రక్తి పెరగాలి. భగవంతునిపై రక్తి, విషయముపై విరక్తి ఈ రెండే నిజమైన సార్థకము. కానీ యీనాడు విరక్తి ఎక్కడా కనిపించటం లేదు. చచ్చే ముసలివానికి కూడా స్వార్థముంటున్నాది. డాక్టరు వచ్చి యింజక్షను యివ్వాలంటే సులభంగా యివ్వండి, నొప్పి లేకుండా యివ్వండి అంటాడు. చచ్చేవానికి నొప్పి అయితేనేం? ఏమైతేనేం? ఇంత స్వార్థముగా మునిగిపోతున్నాడు మానవుడు. కనుకనే మానవుని యందు ఆధ్యాత్మిక అభివృద్ధి కావాలంటే సత్యం బ్రూయాత్ అనే నైతికంలో ప్రవేశించాలి. నైతికమనేది ఎక్కడ కనిపించటం లేదు.

**సమాజ హితమే మన మతం**

సమాజములో ఎక్కడ చూచినా ఒకరినొకరు విమర్శించుకోవటము, ఒకరినొకరు దూషించుకోవటం, ఒకరినొకరు హింసించుకోవటం యిదే కలుగుతున్నది కానీ సమాజములో ఐకమత్యము ఎక్కడా కనిపించటం లేదు. ఈ ఐకమత్యము లేనప్పుడు మానవత్వము ఏకాంతమైన జీవితంగా జరుగుతుంది. ఇదే ఒక దుర్గుణము. ఒక దురాలోచన, ఇదే దుస్సంగము. స్వార్థాన్ని మానవుడు ఏనాడు త్యాగము చేస్తాడో ఆనాడే సమాజమును విశాలము గావించుకుంటాడు. Expansion love కావాలి not contraction love. ఈ స్వార్థమైన ప్రేమ contraction love. Expansion love అంటే నేను, మీరు, వారు అందరూ ఒక్కటే. ఈనాడు నేను ఏవిధంగా ఆనందంగా జీవిస్తున్నానో, ఆవిధంగానే సమాజములో అందరూ సుఖంగా జీవించాలి అనే సమాజ విశాలభావము ప్రతి ఒక్కరిలో ప్రవేశించాలి. సమాజ విశాలభావములెక్కడా కనిపించటం లేదు. తాను, తన కుటుంబము,

srisathyasai vachanamrutam

తన బంధువులు తన మిత్రులు అంతే మిగతావారు ఏగతి పట్టినా నాకేమి? సమాజము లేక నీవు ఎక్కడవాడవు? నీ కుటుంబము ఎక్కడిది? సమాజము యొక్క క్షేమాన్ని మనం కోరుతూ రావాలి. సమాజము యొక్క అభివృద్ధిని మనం ఆశిస్తూ రావాలి. 'నకర్మణా, నప్రజయా ధనేన త్యాగేనైకే అమృతత్వ మానశుః'. త్యాగములో మనం ప్రవేశించాలి. మనము మన శరీరము మన ధనము, మన actions అన్నింటియందు విశాలభావము రావాలి. ఇది ఎక్కడా కనిపించటం లేదు. ఈ కలియుగము కేవలం కలహయుగంగా మారిపోతున్నాది గానీ, కలుషయుగంగా మారిపోతున్నాది గానీ దైవభావములు ఏమాత్రం కన్పించటం లేదు. కొన్ని దినములకు water pollution, తిండి pollution, వాతావరణం పొల్యూషన్. జీవితమే ఒక pollution గా మారిపోతున్నాది. ఈ pollution లోని జీవితం pollution గానే రూపొందుతుంది గానీ పవిత్రము ఎట్లా వస్తుంది. సమ్యక్‌దృష్టి, సమ్యక్ శ్రవణము, సమ్యక్ వాక్కు, సమ్యక్ హృదయము, సమ్యక్ కర్మ యివే ముఖ్యమైనవి. ఈ పంచభూతములు సార్థకముగావించుకోటానికి తగిన కృషి చేయాలి. కన్నులకు ఎప్పుడు చూచినా దుష్టదృష్టియే. చెవులు ఏది విన్నా దుష్ట సంకల్పాలే వింటున్నాది. సమ్యక్ దృష్టి రావటం లేదు. అందువల్లనే బుద్ధుడు చెప్పాడు. సమ్యక్‌దృష్టి అలవరచు కున్నప్పుడు సమ్యక్ హృదయం ఏర్పడుతుంది. సమ్యక్ భావము అభివృద్ధి అయినప్పుడు సమ్యక్ సమాజం అభివృద్ధి అవుతుంది. మంచి సమాజం కావాలంటే మొట్టమొదట దృష్టిని అదుపులో పెట్టుకోవాలి. ఈ దృష్టియే సృష్టి. దృష్టి చెడ్డగా ఉంటే సృష్టి అంతా చెడ్డగా ఉంటుంది. కనుక నేత్రముల నుండి శాస్త్రము ప్రారంభమైంది. దృష్టినుండి సృష్టి ప్రారంభమైంది. ఈనాడు సృష్టి కల్మషం కావటానికి దృష్టియే మూలకారణము. చెడ్డదృష్టితో ఎవరిని చూచినా చెడ్డభావమే. యిది మంచిది కాదు.

ప్రేమస్వరూపులారా!

మానవుడు ప్రేమ స్వరూపుడు. ప్రేమయే అతని స్వరూపము. ప్రేమ లేక క్షణమైనా జీవించటానికి వీలుకాదు. అట్టి ప్రేమ స్వరూపుడైన మానవుడు ప్రేమను దూరము చేసుకుంటున్నాడు. ప్రయోజనం ఏమిటి? Love is God. Live in Love. దేవుడంటే పరమాత్ముడు. పరమాత్ముడు ప్రేమస్వరూపుడు. ప్రేమ ఉండినప్పుడే దైవము ఉండినట్లు.

srisathyasaivachanamrutam

నీలో ప్రేమ లేకపోతే నీలో దయ్యముండినట్లు. ఇలాంటి పవిత్రమైన భావాలు మీరు అభివృద్ధి పరచుకోవాలి. దివ్యమైన భావాలు, నవ్యమైన భావాలతో మీరు జీవించాలి. ప్రేమస్వరూపులారా! ముఖ్యంగా మీరు నేర్చుకోవలసింది ఒక్కటే. స్వార్థాన్ని త్యాగం చేయండి. అంతో యింతో పెట్టుకోవచ్చు తప్పులేదు. కాని జీవితమంతా స్వార్థమేనా? పుట్టింది మొదలు చచ్చేంత వరకు స్వార్థంతోనే జీవిస్తే ఎప్పుడు నీవు పరార్థమును సాధించేది? ఎప్పుడు నీవు పవిత్రత పోషించుకునేది? ఎప్పుడు నీవు దివ్యత్వాన్ని పొందేది? సాధ్యమే కాదు. కనుకనే కొంతవరకు త్యాగం చేయాలి. జీవితాన్ని నాలుగు భాగములుగా విభజించుకోవాలి. స్వార్థమునకు ఒక భాగము గృహస్థమునకు ఒక భాగము, సమాజమునకు ఒక భాగము, దైవానికి ఒక భాగం. ఈ నాలుగు భాగములుగా మీరు విభజించుకున్నప్పుడే నిజమైన జీవితం వస్తుంది. దానమే హస్తమునకు ఒక కంకణము. అదే దివ్యమైన భావము. మంచి శ్రవణమే శ్రోతలకు తగిన ఆభరణము. కానీ డైమండ్ రింగ్సు పెట్టుకుంటే కాదు గొప్పతనము. చక్కని విషయములు వినాలి అదే చెవికి అందము.

**హస్తస్య భూషణం దానం**

ఇంతకంటే మించినది మరొకటి లేదు. మానవత్వములోపల దివ్యత్వాన్ని పొందాలనుకుంటే

**అస్థిరం జీవనంలోకే అస్థిరం యవ్వనం ధనం**
**అస్థిరం దారాపుత్రాది సత్యం కీర్తిద్వయం స్థిరం**

సత్యము, కీర్తి ఈ రెండే స్థిరమైనవి. మిగిలినవేవీ స్థిరం కాదు. దేహం స్థిరం కాదు. జీవితం స్థిరం కాదు. సత్యం, కీర్తి యీ రెండింటిని మీరు తీసుకోవాలి. సత్యమే పలుకుతుంటే కీర్తి సహజంగా వస్తుంది. కనుక మీరు సత్యమును, కీర్తిని పోషించుకుంటూ రావాలి. అప్పుడే మీ జీవితమునకు ఆనందము లభిస్తుంది. ఆనందము ఎక్కడ నుంచి వస్తుంది. భజగోవిందం చెప్పారు శంకరుల వారు.

**యోగరతోవా భోగరతోవా - సంగరతోవా సంగవిహీనః**

సంగములో మనం ప్రవేశించాలి. భోగం కోసం కాదు. అర్థం కోసం కాదు.

**భజగోవిందం భజగోవిందం గోవిందం భజ మూఢమతే**



srisathyasaivachanamrutam

**సంప్రాప్తే సన్నిహితే కాలే నహి నహి రక్షతి దృక్ఞ్యకరణే**

ఏది మనకు శాశ్వతం? భగవంతుని చింతన చేయాలి. ఎవరిని చూచినా భగవద్భావముతో నిండిపోవాలి. ఎందువల్ల 'మమైవాంశో జీవలోకే జీవభూత స్సనాతనః' వీరందరు భగవంతుని అంశమే. ఇలాంటి అంశముగా మీరు భావించి నప్పుడు భగవంతునికి దుఃఖము లేదు, కష్టము లేదు, విచారము లేదు. ఆవిధమైన విశ్వాసము మీలో అభివృద్ధి కావాలి. దైవము యొక్క అంశమే మీరు అనుకోటం, దైవత్వమునకు లేని దుఃఖాలు మీరు అనుభవించుకోటం. ఏమిటిది. చెప్పటం ఒకటి చేయటం మరొకటి. ఇది మంచిది కాదు. మూడింటి ఏకత్వము కావాలి. దీనినే ప్రాచీన కాలమున వేదాంతమందు త్రిపుటి, మూడింటి ఏకత్వము కావాలి అన్నారు. అప్పుడే మానవత్వం సార్థకమవుతుంది. ఈ మూడింటి ఏకత్వం ఎక్కడా కనిపించటం లేదు. కనుక మన సంకల్పము పవిత్రమైన వాక్కుకు సంబంధించిన క్రియ కావాలి. యీ మూడు పవిత్రమైనప్పుడే త్రిపుటి ఏకత్వం కల్గుతుంది.

**త్రిగుణం త్రిదళాకారం త్రినేత్రంచ త్రియాయుధం**
**త్రిజన్మ పాప సంహారం ఏకబిల్వం శివార్పణం.**

Past, present, future మూడు జన్మల సార్ధకత కల్గుతుంది. దేనివల్ల? ఈ త్రిపుటి వల్లనే. ఈ త్రిపుటి మనం సార్ధకం గావించుకోవాలి. ఇదే నిజమైన భజన, ఇదే నిజమైన ధ్యానము, ఇదే నిజమైన జపము. జపంలో రాం రాం అనుకుంటూ మనస్సు మార్కెట్ పోతుంటే నామం చేసి ప్రయోజనం ఏమిటి? ఇదికాదు నిజమైన జపము. మూడింటి ఏకత్వం కావాలి. ధనము అవసరమే, తిండి అవసరమే. కానీ ఎంతనో అంతవరకు ఉండాలి. పరిమితమై ఉంటుండాలి. అమితంగా పోయేటప్పటికి మనస్సు కూడా పాడైపోతుంది. మిత తిండి అతిహాయి. మితభాష అతి హాయి. అతి తిండి మతిహాని. అతిభాష మతి హాని.

**త్యాగేనైకే అమృతత్వ మానశుః**

మనము ఎంతవరకో అంత పరిమితములో ఉంటుండాలి. మన temperature 98.4F ఉంటున్నాది. కానీ 99F వస్తే fever start అయిపోయింది. యిది కూడా పరిమితములో ఉంటుండాలి. మన pulse 70-75 ఉంటున్నాది. 80-100 వచ్చిందంటే

sri sathyasai vachanamrutam

అనారోగ్యమన్నట్లు. అదేవిధంగా మన కన్ను దృష్టి ఎంత దృష్టినో అంత దృష్టినే చూస్తుంది. అమిత దృష్టి పోయిందంటే రెటీనా burn అయిపోతుంది. ప్రతి దానికి ఒక పరిమితిని నియమించుకోవాలి. 'నశ్రేయో నియమం వినా'. జీవితం ఒక నియమంతో జీవించాలి. నియమంతోనే త్యాగం ఉంటుంది. అప్పుడే యోగం అయిపోతుంది. త్యాగము లేకపోతే రోగంగా మారిపోతుంది. త్యాగం చాలా అత్యవసరమైనది. త్యాగమునకు యోగమే ప్రధానమైనది. యోగమనగా ఏమి? 'యోగః చిత్తవృత్తి నిరోధకః.' చిత్తవృత్తి నిరోధకమే యోగము. యిలాంటి యోగాన్ని మనం తీసుకోవాలి బంగారు. జపం చేయవచ్చు, ధ్యానం చేయవచ్చు అన్నీ చేయవచ్చు. ఏమి చేసినా సేవ చేయండి.

**న తపాంసి న తీర్థానాం న శాస్త్రాణ జపానహి**
**సంసార సాగరోద్ధారే సజ్జనం సేవనం వినా.**

### గ్రామసేవయే రామసేవ

ఈ సేవలోపల ఉంటున్నాది ఆనందము. హనుమంతుడు ఒకానొక సమయలో విభీషణుని కలిసాడు. విభీషణుడు చాలా బాధపడుతూ వచ్చాడు. హనుమంతా నీవు ఎంత అదృష్టవంతుడోయి. రామ సన్నిధి నీకు లభ్యమై పోయింది. నేను పది సంవత్సరముల నుండి రామనామము స్మరిస్తున్నాను. ఆ రామసన్నిధి నాకు ప్రాప్తికాలేదన్నాడు. అప్పుడు హనుమంతుడు చెప్పాడు. విభీషణా! నేను ఎవరు తెలుసునా? చంచలత్వమునకు పుట్టినిల్లు పెట్టిన పేరు. అలాంటి నన్ను రాముల సన్నిధికి చేర్చుకున్నారు. కారణం ఏమిటి? రామస్మరణ చేసినంత మాత్రమున ప్రయోజనం లేదు. రామ సేవ చేయాలి. స్మరణ నెగిటివ్, సేవ పాజిటివ్. ఈ నెగిటివ్, పాజిటివ్ రెండింటి ఏకత్వము చేతనే దివ్యత్వమనే ప్రకాశము మనకు కనిపిస్తుంది. సేవ చెయ్యాలి, స్మరించాలి. రెండింటియందు ఒక ఏకత్వము పొందినప్పుడే అద్వైత దర్శనమవుతుంది.

ప్రేమ స్వరూపులారా! ప్రేమను పెంచుకోండి. ఐకమత్యమును అభివృద్ధి పరచుకోండి. సమాజసేవ చేయండి. సమాజసేవయే సార్థకమైనటువంటిది. బాలవికాస్ చేస్తున్నారు. ఇంకా సేవలంతా చేస్తున్నారు. నిస్వార్థ సేవలు చేయకపోతే ప్రయోజనం లేదు.

sri sathyasai vahini amrutam

ఎప్పుడు చూచినా loading, unloading ఉంటే పకోడా మాదిరి తయారౌతారు. మొట్టమొదట సేవలలో పాల్గొనాలి. సేవ చేసినప్పుడే దివ్యమైన ఆనందం కల్గుతుంది. ఎక్కడుంది ఆనందము? అది కేవలం దైవంతోనే ఉంటున్నది. దైవముతో తప్ప ఆనందము మనకి ఎక్కడా ప్రాప్తించదు. The man with dual mind is half blind. రెండు విధములైన దీనిలో మనం ప్రయత్నం చేయకూడదు. Happiness is union with God. Not dog. దైవముతోనే మనం friendship చేయాలి. Friendship అయిన తరువాతే త్యాగం వస్తుంది.

**Friendship కి నవవిధమైన మార్గములుంటున్నాయి.**

**శ్రవణం కీర్తనం విష్ణుస్మరణం పాదసేవనం**
**వందనం అర్చనం దాస్యం స్నేహం ఆత్మనివేదనం**

స్నేహమైన తరువాతనే ఆత్మనివేదనం. కాబట్టి భగవంతునితో స్నేహం కావాలి. తరువాతనే ఆత్మనివేదన వస్తుంది. భగవంతునితో స్నేహం లేదు. దుస్సంగముతో స్నేహంగా ఉంటున్నాది. దుర్మార్గులతో స్నేహం. ఈవిధంగా స్నేహముంటే దైవత్వం ఏరీతిగా వస్తుంది? ఉండేది ఒకటే హార్టు. మాతృదేవోభవ, పితృదేవోభవ, ఆచార్యదేవోభవ అంతా దేవతలే అయితే మాతృదేవికి ఎక్కడ స్థానం గృహస్థానములో. మాతృదేవి గృహములో నివసిస్తున్నాది. పితృదేవోభవ అతను గృహములోనే ఉంటున్నాడు. ఆచార్య దేవోభవ అతను ఆశ్రమంలో ఉంటున్నాడు. కానీ హృదయంలో దైవమునకు ఒక్కడికే స్థానం. హృదయవాసి భగవంతుడు. హృదయములో భగవంతునికి మాత్రమే స్థానమివ్వాలి. తండ్రి, తల్లిని, గురువును పూజించు, మర్యాద చేయి. తప్పు లేదు కానీ హృదయములో వారికి స్థానం లేదు. కారణం వారు దేహధారులే. వారు యీవిధముగా పుట్టిన వారే. దైవాన్ని హృదయంలో పెట్టుకుంటే, ట్యాంకుని నిండుగా మంచి water పెట్టుకుంటే tap లో మంచివాటరే వస్తుంది. ట్యాంకులో bad water fillup చేస్తే tap లో bad water వస్తుంది. హృదయములో పవిత్రమైన పరమాత్మ ప్రేమనింపుకో. ఏపని చేసినా, ఏమాట చెప్పినా, ఏవిషయం విన్నా అన్నీ పరమాత్మ భావాలే వస్తుంటాయి. మొట్టమొదట

sri sathyasai vachanamrutam

హృదయంలో భగవంతుని ప్రార్థించాలి. అందుకోసమే కలియుగములో కాలుష్యము ప్రారంభమైంది. గంగ గొప్ప పవిత్రమైనది భారతదేశమునకు. అలాంటి పవిత్ర గంగాజలము కూడా pollute అయిపోయింది. అలాంటి నీరు త్రాగుతే మనము pollute అయిపోతాం. మొట్టమొదట జలం పవిత్రం చేయాలి. వాయువును పవిత్రం చేసినప్పుడు నీ పంచకోశములు పవిత్రమై పోతాయి. ఈనాడు పంచకోశములు pollute అయినాయి. పంచభూతములు, పంచ ప్రాణములు, పంచేంద్రియములు యివన్నీ పవిత్రమైనవి. మనకు మనమే వాటిని అపవిత్రము గావించుకుంటున్నాం. భగవన్నామస్మరణ చేస్తూ సమాజసేవ చేస్తుంటే ఎంతైనా అభివృద్ధి కలుగుతుంది. అపకారమునకు మీరు పోకూడదు. ఎవరిని బాధించకూడదు. ఎవరిని కష్టపెట్టకూడదు. ఎవరిని హింసించకూడదు. ఈవిధమైన భావములు మానవులు అరికట్టుకోకపోతే పశువులు అరికడతాయా? పశువులే మేలు అనుకుంటాను యిప్పుడు. ఎందుకంటే పశుపక్షిమృగాదులే మానవుని కంటే మంచివి. వాటికి ఒక season, reason ఉంటున్నది. మానవునికి no season, no reason. అన్నింటికి వాడు చెడిపోతున్నాడు. పశువులు పరిమితముగా జీవిస్తున్నాయి. కనుక మానవుని కంటె పశువు చాలా గొప్పవి.

**విజ్ఞానం కంటే ప్రజ్ఞానం గొప్పది**

ఎంత విజ్ఞానముండి ఏమి ఫలము? విజ్ఞానం కంటే ప్రజ్ఞానం గొప్పది. విజ్ఞానవంతుడు మానవుడు ప్రయోజనం ఏమిటి? పశువు కంటె హీనమై పోతున్నాడు. ఎప్పుడు ఒకరిని బాధపెట్టటమే ఇదా విజ్ఞానము? కాదు కాదు. బాధలు లేకుండా ఆనందము నందించేది విజ్ఞానము. ఆహ్లాదమును చేకూర్చేది విజ్ఞానము. అమిత సహాయం చేసేది విజ్ఞానము. అంతేకాని పరులను బాధించేది విజ్ఞానము కాదు. పరులను హింసించేది విజ్ఞానం కాదు. పరులను దూషించేది విజ్ఞానం కాదు. పరదూషణ, పరహింస, యివి దూరం కావాలి. అప్పుడే నిజమైన మానవుడుగా రూపొందుతాడు. మానవుడుగా రూపొందాలంటే పంచప్రాణాలు సార్థకం చేసుకోవాలి. సమ్యక్‌దృష్టి, సమ్యక్ శ్రవణం, సమ్యక్ వాక్కు, సమ్యక్ హృదయం, సమ్యక్ కర్మ. ఈ పంచభూతములు ఏకం చేసుకున్నప్పుడు ఎంతైనా సుఖంగా జీవిస్తారు. ఈవిధమైన మార్గములో మానవుడు

sri sathyasai vachanamrutam

ప్రవేశించినప్పుడే భజన మందిరాలు కట్టి దేవాలయములు కట్టి, మసీదులు కట్టి యివన్నీ చేసినందులకు సార్ధకమవుతుంది. లేకపోతే మసీదులు కట్టి, మందిరాలు కట్టి, చర్చీలు కట్టి ప్రయోజనము ఏమిటి? అది ఒక వ్యాపారంగా తయారైపోతున్నది. ఈ వ్యాపారం ఏమాత్రం పనికిరాదు. Heart to heart, love to love యిదే మన వ్యాపారం. ఇది నిజమైన ఆధ్యాత్మికం. ఇవి రెండూ లేనప్పుడు ఎన్ని ఉండి ప్రయోజనము ఏమిటి? కనుక నిర్మల చిత్తులు కావాలి. పరిశుద్ధ హృదయులు కావాలి. పవిత్రభావముల చేత హృదయం నింపుకుని జీవితాన్ని సార్ధకం చేసుకుంటారని ఆశిస్తూ ఆశీర్వదిస్తూ నా ప్రసంగాన్ని విరమిస్తున్నాను.

**(తేదీ 28-05-1998న  జేపీ నగర్, బెంగళూర్‌లో భగవాన్ శ్రీ సత్యసాయిబాబావారి దివ్యోపన్యాసము)**

sri sathyasai vachanamrutam